క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీ మరింత బలోపేతానికి కృషి

వై.రామవరం: పార్టీ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని ఇటీవల నూతనంగా ఎన్నికైన మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు ముర్ల జోగిరెడ్డి, యూత్ అధ్యక్షుడు కరణం కనకరాజు అన్నారు. వారు సోమవారం విలేకరులతో మాట్లాడుతూ గతంలో వివిధ పదవుల్లో పనిచేసి పార్టీ బలోపేతానికి పనిచేసిన తమపై పూర్తి విశ్వాసంతో ఈపదవులు కట్టబెట్టిన వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్‌భాస్కర్(అనంతబాబు), మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మీ, ఎంపీపీ కడబాల ఆనందరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కర్ర వెంకటలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు వీరమళ్ళ సుబ్బలక్ష్మి, పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకు లు, కార్యకర్తలకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వైఎస్సార్‌సీపీ మరింత బలోపేతాని కి కృషి చేసి విజయబాటను వేస్తామన్నారు. వైఎస్సార్‌సీపీ అధినేత జగన్‌మోహన‌రెడ్డితో పాటు పార్టీ పెద్దలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

ఆధ్యాత్మికతతో ప్రశాంత జీవనం



సీతారాముల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పూజలు చేస్తున్న భక్తులు

కొయ్యూరు: ప్రతీ ఒక్కరు భక్తిభావం కలిగి ఉండాలని జెడ్పీటీసీ సభ్యుడు వారా నూకరాజు అన్నారు. ఆయన సోమవారం మూలపేట పంచాయతీ మర్రిపాలెంలో నిర్వహించిన సీతారాముల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆధ్యాత్మికతతో ప్రశాంత జీవనం అలవర్చుకోవచ్చన్నారు. భక్తిభావం పెంపొందించుకోవాలన్నారు. పీసా కమిటీ ఉపాధ్యక్షులు రాజుబాబు, భక్తులు పాల్గొన్నారు.

ప్రీప్రైమరీ విద్యపై అవగాహన



మేడూరులో అవగాహన కల్పిస్తున్న సీడీపీవో శ్రీదేవి, సూపర్‌వైజర్ తులసి

చింతపల్లి: అంగన్‌వాడి కేంద్రాల్లో ప్రీ ప్రైమరీ స్కూల్ విద్యపై పిల్లలు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సిడీపీవో శ్రీదేవి అన్నారు. లోతుగెడ్డ సెక్టార్‌లో మేడూరు, మేడూరు మెట్టవీధి గ్రామాల్లో పోషణ్ మా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా కేంద్రాల్లో ప్రీ స్కూల్ మెటీరియల్‌ను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి అంగన్‌వాడీ కార్యకర్త ప్రీప్రైమరీ విద్య ప్రాముఖ్యతను గ్రామస్తులకు వివరించాలన్నారు. పౌష్టికాహారం, ప్రీ ప్రైమరీ పుస్తకాలను ఎగ్జిబిషన్‌లో ఏర్పాటుచేసి వాటిపై పిల్లలు తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. సెక్టార్ సూపర్‌వైజర్ తులసి, పీసా కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

105 మందికి వైద్య పరీక్షలు



రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

పెదబయలు: మండలంలోని గిరిజన సంక్షేమ బాలూర ఆశ్రమ పాఠశాల-1లో సోమవారం నిర్వహించిన వైద్య శిబిరంలో 105 మందికి వైద్య సేవలందించినట్టు వైద్య నిపుణులు డాక్టర్ నస్రీన్, డాక్టర్ రాంబుపాల్ తెలిపారు. ఈ శిబిరంలో 15 మందికి వివిధ రోగాలకు సంబంధించి శస్త్రచికిత్సలు చేయడానికి గుర్తించినట్టు వారు చెప్పారు. విశాఖపట్నం అపోలో క్యాన్సర్ ఆస్పత్రి, ఆక్సిజన్ ఆస్పత్రి అరకు ఆధ్వర్యంలో శిబిరం నిర్వహించినట్టు నిర్వాహకుతు తెలిపారు. ఉచితంగా మందులు అందజేశారు. అపోలో ఆస్పత్రి అసిస్టెంట్ మేనేజర్ అనిల్‌గోపి, సిబ్బంది ఎస్.రవి, తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు సాయం



వరద బాధితులకు నిత్యావసరాలు అందజేస్తున్న జమాల్‌ఖాన్

చింతూరు: మండలంలోని మామిళ్లగూడెంకు చెందిన వరద బాధిత కుటుంబాలకు జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ సోమవారం నిత్యావసరాలను వితరణగా అందజేసింది. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ జమాల్‌ఖాన్ బాధిత కుటుంబాలకు ఉల్లిపాయలు, బంగాళదుంపలు, కందిపప్పు, మంచినూనె అందజేశారు. వరదల కారణంగా రహదారులు లేక గిరిజనులు ఇబ్బందులు పడుతున్నందున ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన చెప్పారు. ఎండీ జహంగీర్, సాల్మన్‌రాజు, చంద్రయ్య, జానీ తదితరులు పాల్గొన్నారు.

జాఫ్రా మొక్కల పంపిణీ

సీలేరు: ఉపాధి పథకం ద్వారా సీలేరు మేజర్ పంచాయతీ చింతపల్లి క్యాంపు గ్రామంలో 19 మంది రైతులకు 3800 జాఫ్రా మొక్కలను పంపిణీ చేశారు. ఏపీఓ రాంప్రసాద్ ఆదేశాలతో ఈ మొక్కలను సర్పంచ్ దుర్గో తదితరులు పంపిణీ చేపట్టినట్లు ఫీల్డ్ అసిస్టెంట్ పృధ్వీరాజ్ చెప్పారు.

మోక్షమెన్నడో?



సలుగు పంచాయతీ భవనం దుస్థితి



సీలేరులో శిథిలదశకు చేరిన రేషన్ డిపో



నిరుపయోగంగా గుడివాడ పీహెచ్‌సీ భవనం

- నిరుపయోగంగా భవనాలు
- స్థానికుల ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు

పాడేరు రూరల్: మండలంలో మారుమూల సలుగు పంచాయతీ కేంద్రంలో పంచాయతీ భవనం దారుణంగా ఉంది. భవనం శిథిలదశకు చేరుకుంది. భవనానికి మరమ్మతు చేయాలని స్థానికులు పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షంపడితే కారిపోతుందని, రికార్డులు ఇతరత్రా సామగ్రి తడిసిపోతుందని చెబుతున్నారు. సమావేశాలు నిర్వహించేందుకు ఇబ్బందిగా ఉంటుందంటున్నారు. భవనం చుట్టూ పిచ్చిమొక్కలు విపరీతంగా పెరగడంతో కీటకాలు, విషసర్పాల బెడద ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పంచాయతీ భవనానికి మరమ్మతు చేసి వినియోగంలోకి తీసుకురావాలని వారు కోరుతున్నారు.

అధికారులు సక్రమంగా వినియోగం లేకపోవడంతో భవనం పాడుబడింది, గతంలో ఎనో మార్లు సంబ్బంధిత అధికారులను వినవించిన ఎవరు పటించుకోలేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయంలో ప్రతిష్టాత్మకంగా ప్రజల సౌకార్యర్థంగా గ్రామవార్డు సచివాలయలు ఏర్పాటు చేయాడంతో సచివాలయం భవనం అందుబాటులోకి వచ్చిందని లేదంటే గ్రామ పంచాయితీ భవనమే పూర్తిగా లేకుండ ఉండేదని పలుఊరు పంచాయితీ ప్రజలు అంటున్నారు.ప్రభుత్వం, సంబ్బంధిత అధికారులు స్పందించి ఉన్న పాత్తబడిన పంచాయితీ భవనంని మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకు రావలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

రేషన్ బియ్యం తీసుకునేది ఎలా?

సీలేరు: సీలేరు మేజర్ పంచాయతీ రేషన్ డిపో భవనం అధ్వానంగా ఉంది.ఎన్నో ఏళ్ల కిందట నిర్మించిన ఈ భవనం పూర్తిగా పాడైపోవడంతో లబ్ధిదారులు అవస్థలు పడుతున్నారు. ఒక్క గదిలో వచ్చిన బియ్యం బస్తాలు. ఇతర సరకులు భద్రపరుస్తున్నారు. అందులోనే లబ్ధిదారులకు వేలిముద్రల ద్వారా బియ్యాన్ని ఇస్తున్నారు. దీంతో సిబ్బంది లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతూ ఒక్కసారే జనం రావడంతో బయట ఎండలోని నిలబడి గంటలు తరబడి సరుకులు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఈ డిపో పరిధిలో చింతపల్లి క్యాంప్. లైక్ పూర్. చంద్రుపల్లి, సీలేరు తదితర ప్రాంత లబ్ధిదారులు రేషన్ తీసుకుంటున్నారు. ఇరుకైన గది కావడంతో గంటలు తరబడి రేషన్ డిపో బయట ఎండకు ఎండి వానకు తడిసి బియ్యం తీసుకుని పరిస్థితి నెలకొందని రేషన్‌కార్డుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రేషన్ డిపో కొత్త భవనాన్ని నిర్మించాలని వారు కోరుతున్నారు.

పాడేరు రూరల్: మండలంలో మినుములూరు పీహెచ్‌సీ పరిధిలోని పాడేరు పట్టణం బక్కులపను కు(గుడివాడ) ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలు అధ్వానంగా మారాయి. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఈ కేంద్రం పాడుబడిన భవనంగా మారింది. రాత్రి వేళల్లో మందుబాబులు, గంజాయి రాయులు పీహెచ్‌సీలో తిష్టవేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. పీహెచ్‌సీ పరిసరాలు అసాంఘిక కార్యకలపాలకు అడ్డాగా మారిందని పలువురు చెబుతున్నారు. పగటిపూట పీహెచ్‌సీ చుట్టూ కుక్కలు స్వైర్వవిహారం చేస్తున్నాయని ఆవేదన చెందుతున్నారు. ఎప్పుడు కుక్కలు దాడి చేస్తాయో భయంగా ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిసరాల ప్రాంతంలో చెత్త చెదరాలను పేరుకుపోయి అపరిశుభ్రంగా మారిందంటున్నారు. తీవ్ర దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్నామని చెబుతున్నారు. ఈ పీహెచ్‌సీ పరిసర పరిస్థితుల వల్ల రోగులు ఇక్కడికి వచ్చేందుకు కూడా మొగ్గు చూపడం లేదంటున్నారు. ఇప్పటికైన సంబంధిత ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేసి పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఈ-కేవైసీ తప్పనిసరి

రాజవొమ్మంగి: ఉపాధి వేతనదారులు అక్టోబర్ 10వ తేదీలోగా ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని ఏపీవో శ్రీనివాస్ చెప్పా రు. ఎఫ్ఏల వద్ద వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు.

గిరిజన యువతకు ఉపాధి కల్పించాలి



మాట్లాడుతున్న ఎంపీపీ వెంకటలక్ష్మి

రాజవొమ్మంగి: చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం జీవో నెంబర్ -3 ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి గిరిజన ప్రాంతంలో నూటికి నూరు శాతం గిరిజనులకే ఉద్యోగావకాశాలు కల్పించాలని రాజవొమ్మంగి ఎంపీపీ గోము వెంకటలక్ష్మి డిమాండ్ చేశారు. సోమవారం రంపచోడవరం యూటీఎఫ్ భవనంలో జరిగిన ఆదివాసీ అఖిలపక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. 2019లో సుప్రీం కోర్టు జీఓ నెంబర్ 3ను రద్దు చేయగా అప్పటి గిరిజన సంక్షేమశాఖ మంత్రి పుష్ప శ్రీవాణి ఆ తీర్పును సవాలు చేస్తు అప్పీలు చేశారని గుర్తు చేశారు. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అల్లూరి జిల్లాను ఏర్పాటుతో నూరుశాతం గిరిజన యువతతోనే సచివాలయ ఉద్యోగుల నియామకం చేపట్టారన్నారు. ప్రస్తుత సీఎం చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం జీఓ నెంబర్ 3కు ప్రత్యామ్నాయం తీసుకొని వచ్చి ఏజెన్సీలోని పోస్టులను గిరిజన యువతతోనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఐటీడీఏ పాలకవర్గ సమావేశం త్వరలో నిర్వహించాని కోరారు. ఎంపీటీసీ సభ్యులు చుండ్రు లోవలక్ష్మి, కనిగిరి గంగదుర్గ, సర్పంచ్‌లు గణలక్ష్మీ, జగన్నాథం, సూరిబాబు, ఉప సర్పంచ్ అర్జున్, మండల ఆదివాసీ నాయకుడ బాలకృష్ణ పాల్గొన్నారు.

బాలకృష్ణ వ్యాఖ్యలపై ధ్వజం



మాట్లాడుతున్న ఎంపీటీసీ మత్స్యమ్మ, వైస్ సర్పంచ్ కామరాజు, నాయకులు

చింతపల్లి: వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రిపై అసెంబ్లీలో హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బలపం ఎంపీటీసీ సభ్యురాలు బచ్చల మత్స్యమ్మ, వైస్ సర్పంచ్ కామరాజు చెప్పారు. వారు సోమవారం విలేకరులతో మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డికి బాలకృష్ణ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మండల పార్టీ ప్రధాన కార్యదర్శి జి.మోహన్‌రావు, వార్డు సభ్యులు చిట్టిబాబు, పంచాయతీ విభాగం అధ్యక్షులు బాబూరావు, కోటిబాబు, నాయకులు బాలకృష్ణ, శ్రీనివాస్, నీలకంఠం తదితరులు పాల్గొన్నారు.

రహదారి కోసం ఆందోళన



సీమకొండలో ఆందోళన చేస్తున్న గ్రామస్తులు, జీఎస్‌యూ నాయకులు

పెదబయలు: మండలంలోని గుల్లేలు పంచాయతీలో రోడ్డు అధ్వానంగా ఉందని ఇటీవల కురిసిన వర్షాలకు కోతకు గురైయిందని ప్రభుత్వం రోడ్డు నిర్మించాలని సీమకొండ, సంగంవలస గ్రామస్తులు గిరిజన విద్యార్థి సంఘ నాయకులు డిమాండ్ చేశారు. సీమకొండ గ్రామ సమీపంలో వారు సోమవారం ఆందోళన చేశారు. గోమంగి పంచాయతీ రాయిమామిడి జంక్షన్ నుంచి జంగంపుట్టు వరకు రోడ్డు ఇటీవల వర్షాలకు దెబ్బతిందని, సీమకొండ ఘాట్ రోడ్డు బాగా కోతకు గురై వాహనాల రాకపోకలకు ఇబ్బంది పడుతున్నామన్నారు. సుమారు 9 కిలోమీటర్ల రోడ్డు అధ్వానంగా ఉందన్నారు. ఈ రోడ్డు మీదుగా గుల్లేలు, బొంగరం,గిన్నెలకోట, ఇంజరి పంచాయతీలకు అత్యవసర సేవలకు అంబులెన్స్ వెల్లని పరిస్థితి ఉందని జిల్లా అధికారులు స్పందించి రోడ్డు త్వరితగతిన మరమ్మతులు చేయాలని వారు డిమాండ్ చేశారు. జీఎస్‌యూ నాయకుడు మాధవరావు, గ్రామస్తులు చందర్ రావు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

ఐక్యంగా పోరాడితేనే మహిళలకు రక్షణ



సభలో నినాదాలు చేస్తున్న ఐద్వా నాయకులు

ఎటపాక: మహిళలంతా ఐక్యంగా పోరాడితేనే మనల్ని మనం రక్షించుకోవచ్చని ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి సీహెచ్.రమణి అన్నారు. సోమవారం ఐద్వా 4వ మహాసభ ఎటపాకలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోజురోజుకు మహిళలపై హింస పెరిగి రక్షణ లేకుండా పోతుందన్నారు. రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా మహిళలపై దాడులు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల్ని మానసికంగా, శారీరకంగా కృంగదీసే విధంగా పాలకుల విధానాలు ఉన్నాయని విమర్శించారు. ఐక్యంగా పోరాడి చట్టాలు, హక్కులను రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. వచ్చే నెల 5న చింతూరు మండలం ఎర్రంపేటలో జరిగే ఐద్వా జిల్లా మహాసభలను విజయవంతం చేయా లని కోరారు. అనంతరం మహాసభ నూతన కార్య వర్గం ఎన్నిక జరిగింది. కమిటీ అధ్యక్షురాలిగా కమల, కార్యదర్శిగా వీరమ్మలను ఎన్నుకున్నారు. నేతలు పద్మావతి, రత్తమ్మ, వీరమ్మ తదితరులున్నారు.

వాహనాల తనిఖీ



తనిఖీలు చేస్తున్న ఎస్‌ఐ రామకృష్ణ, సిబ్బంది

వై.రామవరం: వై.రామవరం నుంచి మండల సరిహద్దు, లోతట్టు ప్రాంతాలకు వెళ్లే ప్రధాన రహదారిలో సోమవారం స్థానిక ఎస్ఐ బి.రామకృష్ణ ఆధ్వర్యంలో విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఒకపక్క వై.రామవరం వారపు సంత, మరోపక్క గంజాయి అక్రమ రవాణా అవుతుందన్న సమాచారం మేరకు ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్టు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. ప్రధాన రహదారిలో రాకపోకలు సాగించే వాహనాలను తనిఖీ చేశారు. లగేజీలను పరిశీలించారు. రికార్డులు సక్రమంగా లేని వాహనాలపై కేసులు నమోదు చేశారు. అపరిచితులు, అనుమానస్పద వ్యక్తులపై నిఘా విధించారు.

జీఎస్టీపై గిరిజనులకు అవగాహన



జీకే వీధిలో అవగాహన కల్పిస్తున్న అధికారులు



జి.మాడుగులలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపీడీవో డేవిడ్‌రాజ్, అధికారులు



కొయ్యూరులో అవగాహన కల్పిస్తున్న అధికారులు


గూడెంకొత్తవీధి: తగ్గిన జీఎస్టీపై వర్తకులు, ప్రజలకు మండలంలోని ఆర్.వి.నగర్ సంతలో సోమవారం ఏసీటీవో గోవిందరావు అవగాహన కల్పించారు. ఎంపీడీవో రమణబాబు,డిప్యూటీ ఎంపీడీవో బాలకృష్ణ పాల్గొన్నారు.

కొయ్యూరు: జీఎస్టీ ధరలు తగ్గిన నేపథ్యంలో షాపుల వద్ద విశాఖకు చెందిన జీఎస్టీ అధికారి భాస్కరరావు సోమవారం అవగాహన కల్పించారు. ఆయన ఎంపీడీవో బాలమురళీకృష్ణతో కలిసి రాజేంద్రపాలెంలో షాపుల వద్ద తగ్గిన జీఎస్టీ వివరాలను ప్రజలకు తెలిపారు. సర్పంచ్ సింహాచలం, కార్యదర్శి మౌనిక, నాయుడు పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండల కేంద్రంలో జీఎస్టీ అధికారి ధర్మపాల్, ఎంపీడీవో డేవిడ్‌రాజ్ సోమవారం పర్యటించి జీఎస్టీ తగ్గింపు వలన కలిగే ఉపయోగాలు గురించి ప్రజలకు వివరించారు. జీఎస్టీ సంస్కరణలతో ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. మత్స్యరాస మత్స్యరాజు, మాజీ సర్పంచ్ భీంబాబు, దీపతిరాజు పాల్గొన్నారు.

పాడేరు : ఏపీ సూక్ష్మ నీటిపారుదల పథకం ద్వారా అమలవుతున్న బిందు, తుంపర్ల సేద్యం పరికరాలపై జీఎస్టీను 12 శాతం నుంచి 5శాతానికి తగ్గినట్టు జిల్లా సూక్ష్మ సేద్యం అధికారి రాజశేఖరం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

భక్తులకు అన్నసమారాధన



ప్రసాదాన్ని అందిస్తున్న ఎస్‌ఐ షణ్ముఖరావు

జి.మాడుగుల: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాయల జంక్షన్ వద్ద నిర్వహిస్తున్న దసరా ఉత్సవాల సందర్భంగా సోమవారం ఉత్సవ కమిటీ భారీ అన్నసమరాధన కార్యక్రమం జరిగింది. ఎస్ఐ షణ్ముఖరావు, పోలీస్ సిబ్బంది, ఉత్సవ కమిటీ నాయకులు భక్తులకు అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. సరస్వతిదేవి రూపంలో దుర్గమ్మను అలంకరించి, ప్రత్యేక పూజలు చేశారు. విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, పెన్నులు, పలకలను అందజేశారు. శ్రీమత్స్యమాడుగులమ్మ తల్లి వర్తక సంఘం అధ్యక్షుడు, ఉత్సవ కమిటీ సభ్యుడు వడ్డాది శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సుర్మాని మత్స్యకొండంనాయుడు, పీసా కమిటీ ఉపాధ్యక్షుడు కిముడు మణికంత, మాజీ సర్పంచ్ ఎస్‌కె రెహ్మాన్(ఠాగూర్) తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం అరాచక పాలన

- సర్కారు తీరుపై ధ్వజం
- వాడవాడలా డిజిటల్ బుక్ పోస్టర్ ఆవిష్కరణ
- తరలివచ్చిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు



హుకుంపేటలో డిజిటల్ బుక్‌ను ఆవిష్కరిస్తున్న పార్టీ శ్రేణులు



జి.కె.వీధిలో డిజిటల్ బుక్‌ను ఆవిష్కరిస్తున్న నేతలు



ముంచంగిపుట్టులో డిజిటల్ బుక్‌ను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఎటపాకలో డిజిటల్ బుక్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు



కొయ్యూరులో డిజిటల్ బుక్‌ను ఆవిష్కరిస్తున్న నేతలు



వీఆర్ పురంలో డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరిస్తున్న నేతలు



రాజవొమ్మంగిలో డిజిటల్ బుక్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

హుకుంపేట: కూటమి ప్రభుత్వం అరాచకాలపై వైఎస్సార్‌సీపీ నాయకులు ధ్వజమెత్తారు. వైఎస్సార్‌సీపీ నాయకులపై కూటమి ప్రభుత్వం, నాయకులు చేస్తున్న దాడులు, అన్యాయాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అరాచకాలపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి విడుదల చేసిన క్యూఆర్ కోడ్ డిజిటల్ బుక్ పోస్టర్‌లను వాడవాడలా సోమవారం నేతలు ఆవిష్కరించారు. హుకుంపేటలో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పాంగి అనిల్ మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు గ్రామాల్లో పర్యటించి, కూటమి ప్రభుత్వం అరాచక పాలన, అన్యాయాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. మండల పార్టీ గౌరవ అధ్యక్షుడు గండేరు చినసత్యం, మండల పార్టీ ఉపాధ్యక్షుడు కాకరి వెంకటరావు, అరకు నియోజకవర్గం సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రేగం రమేష్, సర్పంచ్‌లు బొంజుబాబు, సన్నిబాబు, లక్ష్మయ్య, నాయకులు కాసులమ్మ, రామకృష్ణ పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పాంగ పద్మారావు మాట్లాడుతూ కూటమి నాయకులు చేస్తున్న దౌర్జన్యాలను డిజిటల్ బుక్‌లో నమోదు చేయాలని సూచించారు. వైఎస్సార్‌సీపీ నాయకులను టార్గెట్ చేస్తూ కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. జిల్లా జేసీఎస్ కో-ఆర్డినేటర్ జగబంధు, సర్పంచులు బాబూరావు, పార్తిమ్మ, నరసింగరావు, నీలకంఠం, ఎంపీటీసీ సభ్యులు సుబ్బలక్ష్మీ, కమల పాల్గొన్నారు.

చింతపల్లి: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ కోరాబు అనూషదేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ నాయకులను ఇబ్బందులు పెడుతున్న కూటమి నాయకులకు భవిష్యత్‌లో తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. మండల సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు దురియా పుష్పలత, సర్పంచ్ గోపాల్, ఎంపీటీసీ సభ్యులు నాగలక్ష్మి, మోహనరావు, లోవరాజు, రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, నాయకులు కృష్ణారావు, నాజర్‌వల్లీ, గంగన్నపడాల్, సింహాచలం, బెన్నస్వామి, పరమేష్ పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కంకిపాటి గిరిప్రసాద్, ఎంపీపీ బోయిన కుమారి మాట్లాడుతూ కార్యకర్తలకు అండగా వైఎస్సార్‌సీపీ నిలుస్తుందని, కూటమి నాయకుల అరాచకాలను తిప్పికొడదామన్నారు. సర్పంచ్ కొర్రా సుభద్ర, వైస్ ఎంపీపీ దేముడు, ఎంపీటీసీ సభ్యుడు ఎం.సత్యనారాయణ, మండల పార్టీ ఉపాధ్యక్షుడు వంతల అరుణ్‌కుమార్, నేతలు రాంబాబు, బాబి, నారాయణ, లక్ష్మణ్, సతీష్, వెంకట్, శ్రీరాములు, శంకరరావు పాల్గొన్నారు.

కొయ్యూరు: మండల కేంద్రంలో జరిగిన కార్య క్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బిడిజన అప్పారావు మాట్లాడుతూ రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన విధంగా బుద్ధి చెబుతారన్నారు. మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రేగటి ముసిలినాయుడు, సర్పంచ్ శ్రీను, మండల పార్టీ ఉపాధ్యక్షుడు నర్సి కృష్ణ, నాయకులు పాపారావు, బాలరాజు, పోతురాజు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

కూనవరం: మండల కేంద్రంలో జరిగిన కార్య క్రమంలో పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆవుల మరియాదాసు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై కూటమి ప్రభుత్వం చేస్తున్న దాడులు, అన్యాయాలను డిజిటల్ బుక్‌లో నమోదు చేయాలని, రానున్న రోజుల్లో కూటమి నాయకులకు రిటర్న్ గిఫ్ట్ ఇస్తామన్నారు. మండల కన్వీనర్ ఆలూరి కోటేశ్వరరావు, జెడ్పీటీసీ గుజ్జా విజయ, సర్పంచ్ తెల్లం నిరోషా, నాయకులు గుజ్జాబాబు, సునీత, కొండలరావు, అరవా దివాకర్, ఇంటి పూర్ణానందం, ఎస్.సత్యనారాయణ, కె.మోహన్‌రావు, బి.వెంకటేశ్వరరావు, రమేష్, సీహెచ్.మధు, వీర్రాజు, మున్నాఫ్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆకుల వెంకటరామారావు, ఎంపీపీ కాక కామేశ్వరి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. జెడ్పీటీసీ ఉబ్బా సుస్మిత, ఎంపీటీసీ సభ్యుడు గొంగడి వెంకట్రామిరెడ్డి, నాయకులు రేవతి, కె.వెంకట్, జయచంద్రారెడ్డి, సత్యనారాయణ, నాగేశ్వరావు, నరేష్, విజయ్, దయాకర్, రమేష్, ప్రసాద్, శ్రీనివాస్, మణి, మహేష్, వెంకటేశ్వరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి రామకృష్ణ, ఎంపీపీ గోము వెంకటలక్ష్మి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం, అధికారుల నుంచి ఎటువంటి బెదిరింపులు, వేధింపులు ఎదుర్కొంటున్నా వెంటనే డిజిటల్ బుక్‌లో ఎంటర్ చేయాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. సర్పంచ్‌లు చీడి శివ, సవిరెల చంద్రుడు, మిరియాల గణలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు లోవకుమారి, నాయకులు వెంకటేష్‌రాజు, వెంకటరమణ, కుశరాజు, రాంబాబు, వీరబాబు, శ్రీనివాస్ పాల్గొన్నారు.



కూనవరంలో డిజిటల్ బుక్‌ను ప్రారంభించిన నాయకులు



గంగవరంలో డిజిటల్ బుక్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

వి.ఆర్.పురం: వి.ఆర్.పురంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు, సర్పంచ్ రామారావు, నాయకులు గంగయ్య, సత్యనారాయణ, గోపాలరావు, బాలకృష్ణ, జయరాజు, రాజు, రాము, నరేష్, కాంతారావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

గంగవరం: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు యజ్జు వెంకటేశ్వరరావు, ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అరాచక పాలనను ప్రజలు గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో కూటమి నాయకులకు బుద్ధి చెబుతారన్నారు. వైస్ ఎంపీపీ కె.గంగాదేవి, సర్పంచులు శివ దొర, కామరాజు దొర, మరిడమ్మ, పండమ్మ, నాయకులు వెంకట్రావు, లక్ష్మీ, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చింతపల్లిలో డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ అనూషదేవి, జెడ్పీటీసీ బాలయ్యపడాల్, మండల పార్టీ అధ్యక్షుడు గణబాబు, నాయకులు